రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే జీవో 7ను రద్దు చేయాలి

- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్.టి.చిరంజీవులు
- ఫీజు రియంబర్స్ మెంట్ ను తక్షణమే విడుదల చేయాలి
- సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు
- ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం
- తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాచం సత్యనారాయణ



విశ్వంభర, తెలంగాణ బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా జీ వో నెం. 7 ను విడుదల చేసి రాష్ట్రప్రభుత్వం లక్షల విద్యార్థుల జీవి తాలతో చెలగాటమాడుతున్నదని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు ఆవేదన వ్యక్తం చేసారు. సోమవారం నాడు సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని మహనీయుల కూడలి వద్ద విద్యార్థి వేదన దీక్ష ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా టి చిరంజీవులు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థులకు ప్రత్యక్షంగా ఫీజులు పంపి స్తామని తీసుకు వచ్చిన జీవో ఏడును రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకులందరూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యా లుగా ఉండడం వల్ల రాష్ట్రంలో ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహిస్తూ పేద మద్దతు తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందకుండా కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు .కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే అమలు చేయకపోవడం ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్షల విద్యార్థులతో చెలగాటపడుతున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని బీసీ, ఎస్సి ఎస్టీల రాజకీయ పార్టీలతోటే బహుజనులకు న్యాయం జరుగుతుందని సందర్భంగా వివరించారు. దీక్షను ఉద్దేశించి సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నకాంట్రాక్టు బిల్లులు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వము నాలుగు సంవత్సరా లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలో లక్ష లాది రూపాయలు వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆరోపించారు.తెలంగాణ ఉద్యమకా రుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాచం సత్యనారా యణ మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహి స్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నదని ధ్వజమెత్తారు .ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె వి గౌడ్, ఉపాధ్యక్షులు బోయిని రాఘవేంద్ర ముదిరాజ్, కార్యదర్శి బాలస్వామి విద్యార్థి యువజన విభాగం వర్కింగ్ సర్దార్ శీను, రమేష్, గౌరీ శంకర్, తెలంగాణ రక్షణ వేదిక అధ్యక్షులు చింతల విజయ్ లతో పాటుఈ దీక్షకు మద్దతుగా తెలంగాణ తెలంగాణ ఉద్య మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాచం సత్యనా రాయణ,బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ నాయకులు వైరు శేఖర్, ఆయిలి వెంకన్న గౌడ్, ప్రముఖ బీసీ ఉద్యమ నాయకులు రాయబండి పాండు రంగాచారి కార్పొరేట్ విద్య నియం త్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్య క్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ నక్క మహేష్ యాదవ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు లింగేష్ యాదవ్ ,బీసీ ప్రభంజనం కన్వీనర్లు ఉప్పు సత్యనారాయణ ,.జాల రాధా కిషన్, తెలంగాణ వెంకన్న తదితరులు మద్దతు ప్రకటించారు.బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్లు ఐలివెం కన్న గౌడ్ ,బైరు శేఖర్ గంగపు త్ర తదితరులు మద్దతు ప్రకటించిన వారిలో ఉన్నారు.



నూతన కమిటీకి అండగా ఉంటాం: డా.కాచం

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర నూతన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఫెడరేషన్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోమవారం నేషనల్ అధ్యక్షుడు అయినటువంటి డాక్టర్ హౌశాలి ప్రసాద్ శర్మ, వీ3 న్యూస్ చైర్మన్కా చం సత్యనా రాయణ .టీఎఫ్టీయూ అధ్యక్షులు సయ్యద్ మూరషీద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్ర కమిటీకి శుభాకాంక్ష లు తెలియజేయడమైనది ముఖ్య అతిథులుగా విచ్చేసిన టువంటి నేషనల్ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఫెడరేషన్ ఒక నూతన అధ్యాయాన్ని నిర్మించే విధంగా ఈ కమిటీ ఉందని కొని యాడారు కార్మికుల కోసం ఎల్లవేళలా కృషి చేయాలని నూతనంగా ఏర్పడ్డ కమిటీకి సూచించడం అయినది ము ఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కాచం సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నూతన కమిటీకి టీఎఫ్టీయూ తరపున తెలంగాణ రాష్ట్రంలో అండగా ఉంటామని వారు హామీ ఇస్తూ ఈ కమిటీకి అభినందనలు తెలియజేయడమైనది నూతనంగా ఏర్పడ్డ కమిటీ అధ్యక్షులు,సీనియర్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఫెడరేషన్ను 33 జి ల్లాల్లో బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తామని అలాగే కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయ త్నిస్తామని ఎల్లవేళలా వారి అభివృద్ధికి కృషి చేస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం అయినది ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి వివిధ రంగాలకు సంబంధించిన ప్రముఖులకు కార్యకర్తలకు అందరికీ నూతన కమిటీ తరపున శుభాభినందనలు తెలియజేయడమైనది.

నల్గొండ జిల్లా, ధర్వేశిపురంలో సుంకరి వెంకన్న గౌడ్ - సంధ్య దంపతుల కుమార్తె, కుమారుడి పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవానికి హాజరైన వీ3 ఛానల్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ, అరుణ్ గౌడ్, కూర రమేశ్, పరమేశ్, శ్రీధర్ తదితరులు.

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ హత్ వే డిజిటల్స్ ఇంచార్జ్ రవికాంతి ప్రవీణ్ కుమారుడు వంశీ - వినీత ల రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వీ3 ఛానల్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కాచం సాయి, దాము మహేందర్ యాదవ్ తదితరులు.

బీరప్ప స్వామి – కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, మీర్ పెట్ : మహేశ్వరం నియోజక వర్గంలోని కందుకూరు మండలం లేమూర్ గ్రామంలో బీరప్ప స్వామి - కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీరప్ప స్వామి వారి కృపాకటాక్షాలతో రైతుల పాడి పంటలు శస్యశ్యామలంగా వర్ధిల్లాలని, ప్రజలు కోరుకున్న ఆశయాలు నెరవేరాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసం తోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో క్యామ మల్లేష్ , లేమూరు గ్రామ సర్పంచ్ మేఘనాథ్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, సురసాని సురేందర్ రెడ్డి, బొక్క దీక్షిత్ రెడ్డి , సామా మహేందర్ రెడ్డి, లేమూరు సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ తదితర నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డివిజన్లో సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్కు వినతి

విశ్వంభర, ఎల్బీనగర్ : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బి నగర్ జోన్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో ను మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలల్లో ఉన్న పలు సమస్యలపై వారికి లిఖిత పూర్వకంగా వివ రించడం జరిగింది. దానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రాధాన్యత క్రమంలో ముఖ్యమైన పనులను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అల్కాపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంశీ, సైదయ్య, బి. వెంకటేశ్వర్లు, రాజేశ్రీ రామారావు, నరసింహ రెడ్డి, కృష్ణమూర్తి, ఏలిమినేటి సంజీవరెడ్డి, సుబ్బారావు, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాములు, రాంగోపాల్, రాధా కృష్ణ, గ్రంథి రమేష్, కోలుకులపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత సహకార సంఘ అధ్యక్షుడిగా మట్ట మదన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

విశ్వంభర, వెల్దండ : కల్లు గీత సహకార సంఘ అధ్యక్షునిగా మట్ట మదన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సోమవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యా లయంలో కల్లుగీత సహకార సంఘ ఎన్నికలను ఆప్కారి సహకార సంఘాల ఇన్స్పెక్టర్ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా వెల్దండ గ్రామపంచాయతీకి చెందిన మట్ట మదన గౌడ్ ఏకగ్రీవంగా సహకార సంఘ అధ్యక్షునిగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా మట్ట విష్ణు గౌడ్, కార్యదర్శిగా కృష్ణయ్య గౌడ్, డైరెక్టర్ గా మట్ట నిరంజన్ గౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మదన్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మదన్ మాట్లాడుతూ తన ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు రుణపడి ఉంటానని తెలిపారు. పార్టీలకు అతీతంగా కమిటీ గౌడ కుటుంబ సభ్యులందరితో కలిసి కట్టుగా ఉన్నతాధికారులతో, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి చర్చించి పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, మట్ట కృష్ణ గౌడ్, ఆంజనేయులు, చంద్రకాంత్ గౌడ్, నాగయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

బండి సంజయ్ను కేంద్రమంత్రివర్గం నుంచి తొలగించాలి

ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

విశ్వంభర, సరూర్ నగర్ : కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ను వెంటనే మాత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని మహే శ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్య దర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్ కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ లు డిమాండ్ చేసారు. సోమవారం డివిజన్ పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు సాయిభగీరథ్ మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తుంటే వాస్తవాలు కప్పిపుచ్చడానికి మంత్రి ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. మైనర్ బాలికను మోసం చేసిన సంజయ్ కుమారుడు భగీరథ్ పైన కేసులు నమోదు చేయాలని కేంద్ర మంత్రి పదవి నుండి సంజయ్ ను భర్తరఫ్ చేయాలని ప్రధానిని కోరారు. చట్టం అనేది డబ్బులున్న వారికీ చుట్టమా అని ప్రశ్నించారు. విషయ పరిజ్ఞానం లేకుండా ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కాంగ్రెస్ సర్కార్ డైవర్ట్ పాలిటిక్స్ చేయడం విడ్డూరమన్నారు. భగీరథ్ పై పోక్సో కేసు కాకుండా రేవంత్ రెడ్డి సర్కార్ బాధితురాలికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. నరేంద్రమోడీ సభలో దేవుడిని, కులాన్ని అడ్డం పెట్టుకుని పోతున్నామని బండి సంజయ్ మాట్లాడడం వారి నైజం బయటపడిందన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును ముందుకెళ్లకుండా బండి సంజయ్ ప్రవర్తిస్తున్న తీరు అక్షేపనీయమన్నారు. బాలిక తల్లిదండ్రులు గత మూడునెలల క్రితం కేసు పెడతానని అంటే పెట్టనీయకుండా అడ్డుకుని కాంగ్రెస్, బిజెపి లోపయకారి ఒప్పందానికి నిదర్శనమన్నారు. బాలిక తల్లిదండ్రులను భయభ్రాంతులకు గు రిచేస్తున్నారని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత ఈవిషయంపై మాట్లాడకపోవం విస్మయం కలిగిస్తుందన్నారు. రాష్ట్ర పోలీసుశాఖకు స్వేచ్ఛ ఇవ్వాలని అప్పుడే బాధితురాలికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దగోని వెంకటేష్ ,నాయకులు గొడుగు శ్రీనివాస్, రామాచారి, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టుల సొసైటీకి గుర్తింపు ఇవ్వాలి

విశ్వంభర, హైదరాబాద్ : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివా స్ రెడ్డిని గ్రేటర్ హైదరాబా దు జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షు డు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ కలిసి వినతిపత్రం సమ ర్పించారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపులో తమ సొసైటీని గుర్తించాలని కోరారు.గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు గృహ వసతి కల్పించేందుకు 2008లో సొసైటీ ఏర్పాటు అయినట్లు వివరించారు. నాలుగు దఫాలుగా సభ్యత్వ నమోదు జరగగా ప్రస్తుతం దాదాపు వెయ్యికి పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ గుర్తింపు లేకపోవడం, సమావేశాలకు ఆహ్వానం ఇవ్వకపోవడం, జేఏసీలో భాగస్వామ్యం కల్పించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలను పలుమార్లు కోరినా స్థలం కేటాయించలేదని, నామినల్ ధర చెల్లించేందుకు సిద్ధమని తెలియజేసినా స్పందన రాలేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా తమ సభ్యులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరారు. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఐఅండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హు లైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందుకోసం అన్ని హౌసింగ్ సొసైటీలు ఏకతాటిపైకి వచ్చి జేఏసీగా ఏర్పడి అర్హుల జాబితా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయం

ఉత్పత్తి, సేవా రవాణా రంగాల్లో యువత నైపుణ్యత పెంచుకోవాలి: మంత్రి శ్రీధర్ బాబు

విశ్వంభర, ఎల్బీనగర్ : యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఉత్పత్తి సేవా రవాణా రంగాల్లో యువత నైపుణ్యత పెంచుకో వాల్సిన అవసరం ఉందని ఐటీ శాఖ మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాబ్ మేళా లో 123 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత అపార అవకాశాలు గల ఉత్పత్తి, సేవా రవాణా రంగాల్లో యువత నైపు ణ్యత పెంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన డీట్ నిరుద్యోగులకు, పరిశ్రమలకు మధ్య వారధిగా ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశమే ప్రభుత్వ సంకల్పమని తెలి యజేశారు. 4318 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, 3716 ఉద్యోగార్హులు పాల్గొనగా 1645 మంది షార్ట్ లీస్ట్ కాగా 779 ఉద్యోగార్హులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన కొందరి అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేయ డం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ కె. కిరణ్మయి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టీయుఐఫ్ఐడిసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్లు శ్రీలక్ష్మి, డి. వినయ్ కుమార్, మహేష్, డీట్ డైరెక్టర్ జె.రాజేశ్వర్ రెడ్డి, టాస్క్ సీఈఓ నితిన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేదిలేదు

- అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : రాష్ట్రంలో అత్యంత బల హీనవర్గానికి చెందిన మహిళ గుంజ రేణుక నారాయణ ను వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్రప్రభు త్వం నియమించడం పట్ల అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృ తజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్, బషీర్ నాగ్, దేశోద్ధా రక భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం మహిళా అధ్యక్షురాలు కుంచపు రామ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాపెన్ గిరిబాబు, ఉపాధ్యక్షులు ఏం.హనుమంతు, రంగారెడ్డి జిల్లా అధ్య క్షులు డి.కృష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఈ.వెంకటేష్, ఎల్బీ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కె.బ్రహ్మయ్య తో కలసి రమేష్ మంజాల మాట్లాడుతూ గత ముఖ్యమం త్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో వడ్డెర కులస్థులు అత్యంత వెనుకబడి ఉన్నారని గుర్తించి, వడ్డెర ఫెడరేష న్ ఏర్పాటు చేసిన వడ్డెరుల సంక్షేమం కోసం రుణాలు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం బి.ఆర్. ఎస్ పాలనలో వడ్డెర ఫెడరేషన్ కు నిధులు మంజూరు చేయకుండా మొండి చేయి చూపిందని గుర్తు చేసారు. సామాజిక కార్యకర్తగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలుగా ప్రజలకు, పార్టీకు సేవలందించిన గుంజ రేణుక నారాయణ ను వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడాన్ని బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వడ్డెర కుల ద్రోహులు వ్యతరేకిస్తున్నారని, బి.ఆర్.ఎస్ హయాంలో వడ్డెర ఫెడరేషన్ కు ఎందుకు నిధులు కేటాయించలే దని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ను ఎందుకు నియమించలేదని అయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అత్యంత వెనుకబడి ఉన్న వడ్డెర సామా జికవర్గాన్ని గుర్తించి వారి సాధికారతకు వడ్డెర కో ఆపరే టివ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఒక మహిళను చైర్మన్ గా నియమించడం అభినందనీయం అని, అణుగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేదిలేదని, తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించా రు. వడ్డెరులు దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉన్నారని, ఇక ముందుకు కూడా కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉంటామని రమేష్ మంజాల తెలిపారు.